ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 14 .11.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బీహార్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. అలాగే హైదరాబాద్ జూబ్లీహిల్స్ శాసనసభ నియోజక వర్గం ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు కూడా ఈ ఉదయం ప్రారంభమవుతుంది.
2. ఢిల్లీ కారు పేలుడు ఘటనకు కారణమైన వారందరినీ కఠినంగా శిక్షిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు.
3. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ఈరోజు జరిగే 30వ భారత పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్య సదస్సు 2025 ప్రారంభ సమావేశంలో ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పాల్గొంటారు.
4. రెండు మ్యాచ్‌ల క్రికెట్ టెస్ట్ సిరీస్‌లో భాగంగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ ఈరోజు ఈడెన్ గార్డెన్స్ లో జరుగుతుంది.

---------------------------------

**BIHAR ELECTIONS COUNTING**

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. బీహార్‌లోని 38 జిల్లాల్లోని 46 కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 243 అసెంబ్లీ నియోజకవర్గాలకు పోలింగ్ రెండు దశల్లో జరిగింది. మొత్తం 2 వేల 616 మంది అభ్యర్థుల రాజకీయ భవిత్యం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో (EVMలు) నిక్షిప్తమై ఉంది. ఈ సందర్భంగా బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి వినోద్ సింగ్ గుంజియాల్ ఆకాశవాణితో మాట్లాడుతూ... పోలింగ్‌లో ఉపయోగించిన EVMలు, VVPATలను మూడంచెల భద్రతా వ్యవస్థ కింద స్ట్రాంగ్

రూమ్‌ల లో భద్రంగా సీల్ చేసి పెట్టామని చెప్పారు. అన్ని కౌంటింగ్ కేంద్రాలలో విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు ఉన్నాయని అన్నారు.

**S/B-SI వినోద్ సింగ్**

**NSD**

---------------------

**COUNTING:**

అలాగే హైదరాబాద్, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయ భాస్కర రెడ్డి స్టేడియంలో ఈ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. ఎన్నికల అధికారులు - లెక్కింపు కోసం 42 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కుంపు ప్రక్రియ 10 రౌండ్లలో పూర్తవుతుంది. ఉప ఎన్నికలో 48.49 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు.

**DESK**

--------------------

**REV. SHAH- SCHOOL**

ఢిల్లీ కారు పేలుడు ఘటనకు కారణమైన వారందరికీ కఠిన శిక్ష విధిస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఈ ఘటనలో దోషులకు శిక్ష విధించడం వల్ల భారత్ లో ఏ ఉగ్రవాది కూడా అటువంటి చర్యకు పాల్పడకూడదనే సందేశం ప్రపంచానికి తెలుస్తుందని ఆయన అన్నారు. గుజరాత్‌లోని మోతీభాయ్ ఆర్. చౌదరి సాగర్ సైనిక్ స్కూల్, సాగర్ ఆర్గానిక్ ప్లాంట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రి పేలుడులో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. గుజరాత్‌లోని మోతీభాయ్ చౌదరి సాగర్ సైనిక్ స్కూల్ భారత సాయుధ దళాలకు సేవలందించడానికి మార్గం సుగమం చేస్తుందని అన్నారు. పీపీపీ మోడల్ కింద దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక్ పాఠశాలలను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. సాగర్ ఆర్గానిక్ ప్లాంట్ ప్రారంభం గురించి మాట్లాడుతూ.. ఈ

ఆర్గానిక్ ప్లాంట్ విస్తరణ దేశవ్యాప్తంగా ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా సేంద్రీయ వ్యవసాయంలో పాల్గొన్న రైతుల ఆదాయాన్ని కూడా పెంచుతుందని మంత్రి పేర్కొన్నారు.

**NSD**

**----------------------**

**JITENDRA - SMART CITY MISSION**

మాల్దీవులతో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి నిరంతర సహకారాన్ని అందించడానికి భారత్ కట్టుబడి ఉందని సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పునరుద్ఘాటించారు. నిన్న న్యూఢిల్లీలో స్మార్ట్ సిటీ మిషన్‌పై సామర్ధ్య నిర్మాణ శిక్షణా కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ, మాల్దీవుల అధికారుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి, ప్రజా విధానం, పాలన, స్టార్టప్ విధానాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి వివిధ రంగాలలో విజ్ఞానం, నైపుణ్యాన్ని పంచుకోవడానికి భారత్ సిద్ధంగా ఉందని అన్నారు. మాల్దీవుల అధికారుల అవసరాలకు అనుగుణంగా కీలక రంగాలలో అవసరాల ఆధారిత కార్యక్రమాలను నిర్వహించాలని భారత్ కోరుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్దీవుల మంత్రి అహ్మద్ సలీం నేతృత్వంలోని 30 మంది సభ్యుల ప్రతినిధి బృందంతో మంత్రి సంభాషించారని సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

**----------------------**

**VP - ANDHRA VISIT**

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో ఈరోజు జరిగే 30వ భారత పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్య సదస్సు 2025 ప్రారంభ సమావేశంలో ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పాల్గొంటారు. పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి రెండు రోజుల సదస్సును

సి.ఐ.ఐ నిర్వహిస్తోంది. వాణిజ్యం, పెట్టుబడుల భవిష్యత్తును రూపొందించడానికి మేధావులు, పారిశ్రామికవేత్తలు, ప్రపంచ భాగస్వాములను ఈ సదస్సు ఒకచోట చేర్చుతుందని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 45 సెషన్‌లు, 72 మంది అంతర్జాతీయ వక్తలు పాల్గొనే అవకాశం ఉంది. 45 దేశాల నుండి 3 వందల మంది విదేశీయులు పాల్గొంటారు.

**NSD**

---------------------

**VP-ITS**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే ఇండియన్ టెలికమ్యూనికేషన్స్ సర్వీస్ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. 1965లో స్థాపించబడిన ఇండియన్ టెలికమ్యూనికేషన్స్ సర్వీస్ అనేది ప్రభుత్వ వ్యవస్థీకృత పౌర సేవ. టెలికమ్యూనికేషన్లకు సంబంధించిన రంగాలలో ప్రభుత్వం సాంకేతిక-నిర్వాహక అవసరాలను తీర్చడానికి ఈ సేవను ప్రారంభింటారు.

**NSD**

---------------------

**VP - RAJYA SABHA MEETING**

రాజ్యసభ ఛైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ నిన్న రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌తో సమావేశమయ్యారు. రాబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో సన్నాహాలను చర్చించడానికి ఈ సమావేశం నిర్వహించినట్లు రాధాకృష్ణన్ ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో తెలియజేశారు.

**NSD**

---------------------

**TEST CRICKET IND VS SA**

రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ ఈరోజు కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జగుతుంది. ఈ మ్యాచ్ ఉదయం 9 గంటల 30

నిమిషాలకు ప్రారంభమవుతుంది. 2027 WTC ఫైనల్‌లో స్థానం కోసం భారత్ తన పట్టును బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. రెండవ టెస్ట్ మ్యాచ్ ఈ నెల 22 నుండి గౌహతిలో జరుగుతుంది.

**NSD**

---------------------

**REDDY - COAL MEETING**

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి అధ్యక్షత నిన్న న్యూఢిల్లీలో బొగ్గు రంగంపై డే లాంగ్ మారథాన్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, దేశ ఇంధన భద్రతకు - మంత్రిత్వ శాఖ, పిఎస్‌యులు చేసిన నిరంతర కృషిని కిషన్ రెడ్డి ప్రశంసించారు. ఈ సంవత్సరం ఉత్పత్తి లక్ష్యాలను చేరుకునేలా చూసుకోవాలని, కేంద్రీకృత, సమన్వయ ప్రయత్నాల ద్వారా వృద్ధిని కొనసాగించాలని కోరారు. ఉత్పత్తి, లాభం, కార్మికుల సంక్షేమం, పర్యావరణ పనితీరులో రాణించడానికి పిఎస్‌యుల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని మంత్రి పిలుపునిచ్చారు.

**NSD**

---------------------

**GOYAL - NEPAL MEET**

వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ నిన్న న్యూఢిల్లీలో నేపాల్ పరిశ్రమల మంత్రి అనిల్ కుమార్ సిన్హాతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, భారత్, నేపాల్ మధ్య రవాణాకు సంబంధించి కొన్ని సవరణలతో ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందం కోల్‌కతా, విశాఖపట్నం ఓడరేవుల నుండి నేపాల్ కస్టమ్స్ యార్డ్ కార్గోస్టేషన్‌కు రవాణాను సులభతరం చేస్తుందని వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------

**GAUROV EP-I**
**13-11-2025**
**REV. SHAH- SCHOOL**

**Union Home Minister Amit Shah today said that all those responsible for the Delhi car blast incident will be given strict punishment. He said that the punishment for the culprits of the incident will send a message to the world that no terrorist should even dare to think of committing such an act in India. Inaugurating the Motibhai R. Chaudhary Sagar Sainik School and the Sagar Organic Plant in Gujarat virtually, Mr Shah expressed deep condolences to the families of those who lost their lives in the blast.** He further said that Motibhai Chaudhary Sagar Sainik School in Gujarat will pave the way for serving in the Indian Armed Forces. He underlined that the government has decided to establish 100 new Sainik Schools across the country under the PPP model. Speaking about the inauguration of Sagar Organic Plant, the Minister noted that the expansion of this organic plant will not only improve the health of citizens across the country but also increase the income of farmers involved in organic farming. Highlighting about the Amul, Banaskantha and Doodhsagar Dairy, Mr Shah said that the government will ensure that 50 per cent of the milk produced by cooperative societies reaches national and international markets, benefiting the cattle rearers.

**<><>DRISHTI/PALLAVI/2025HRS**

**GAURAV EP-I 13-11-2025**
**JITENDRA - SMART CITY MISSION**

Minister of State for Personnel, Public Grievances and Pensions, Dr. Jitendra Singh has reaffirmed India's commitment to strengthening bilateral ties with Maldives and continued cooperation to deepen the relationship between the two nations and their people. Addressing the Capacity Building Training Programme on Smart City Mission in New Delhi today, the Minister said India is willing to facilitate the capacity building of Maldivian Officials and share knowledge and expertise in various areas such as public policy, governance, startup policies, infrastructure development and others. He added that India wishes to curate need-based programmes in key

sectors as per requirement of the Maldivian officials. The Ministry of Personnel, Public Grievances and Pensions informed that during the event the Minister interacted with a 30-member delegation led by Maldives counterpart Mr Ahmed Salim.

**DRISHTI/ROHAN/2059 HRS**

**S N DAS::BK NP-I 13.11.2025**

**REDDY - COAL MEETING**

Union Minister of Coal and Mines G Kishan Reddy Chaired Day Long Marathon Review Meeting of Coal Sector in New Delhi today. During the meeting, Mr Reddy commended the efforts of the Ministry and the PSUs for their sustained contributions to India's energy security. He further urged them to ensure that this year's production targets are met, maintaining growth through focused and coordinated efforts.

The Minister called for healthy competition among PSUs to drive excellence in production, profitability, workers' welfare, and environmental performance. He urged subsidiaries to adopt and replicate best practices across the coal sector. Highlighting worker welfare, the Minister commended Coal India Limited's initiative to provide an additional personal accident insurance cover of 1 crore rupees for its regular employees. The Minister also released the Coal Directory of India 2024-25, which offers an extensive overview of India's coal sector.

**ROHAN/SAMARTH/AMAN/2230 HRS**

**GAURAV EP-I 13-11-2025**

**VP - ANDHRA VISIT**

Vice-President C P Radhakrishnan, will join the inaugural session of the 30th Confederation of Indian Industry (CII) Partnership Summit 2025 in Visakhapatnam, Andhra Pradesh tomorrow. The two-day summit is being organized by CII in partnership with the Department for Promotion of Industry and Internal Trade and the Government of Andhra Pradesh.

The Summit is expected to bring together thought leaders, policymakers, industry captains, and global partners to shape the future of trade and investment. The event is likely to feature 45 sessions and 72 international speakers, with two thousand and five hundred delegates, including three hundred overseas participants from 45 countries. The

theme for the summit is Technology, Trust and Trade: Navigating the New Geoeconomic Order.

**ROHAN/SAMARTH/2101 HRS**

**GAURAV P-I 13.11.2025**

**VP - RAJYA SABHA MEETING**

Vice-President and Chairman of Rajya Sabha, C P Radhakrishnan today held a meeting with Deputy Chairman and Secretary General of Rajya Sabha, Harivansh. In a social media post, Mr Radhakrishnan informed that the meeting was held to discuss preparations for the upcoming Winter Session at Parliament House.

**SAMARTH/ROHAN/2100 HRS**

**NEELAM MP-I 14-11-2025**

**VP-ITS**

Vice-President C.P. Radhakrishnan will participate in the Diamond Jubilee Celebration of the Indian Telecommunications Service at Vigyan Bhawan in New Delhi, today. The event marks 60 years of Indian Telecommunications Service and highlights the service's contributions to the development of India's telecommunications sector. Constituted in 1965, the Indian Telecommunications Service (ITS) is an organized civil service of the Government. The service was created to meet the techno-managerial requirements of the Government in areas related to telecommunications.

**CB/0500 HRS**

**NEELAM MP-II 14.11.2025**

**TEST CRICKET IND VS SA**

In cricket, India and South Africa will clash in the first test of the two match series at Eden Gardens this morning. The match will begin at 9:30 AM Indian Time. With crucial World Test Championship 2025-27 points on the line, India aims to strengthen its push for a top-two finish and a spot in the 2027 WTC final at Lord’s.

India sits third in the WTC standings after a 2-2 draw in England and a 2-0 sweep of West Indies. Gill is the tournament’s top run-scorer with 946 runs, while Mohammed Siraj leads the wicket charts with 33 wickets

for the year 2025. India also gain a boost with the return of vice-captain and wicketkeeper Rishabh Pant.

The second Test will be played in Guwahati from November 22. India hold a strong home record against South Africa, winning 11 of 19 Tests.

**NANDINI/NET/0553 HRS**

**NEELAM MP-I 14.11.2025**

**GOYAL - NEPAL MEET**

Commerce and Industry Minister Piyush Goyal held a bilateral meeting with his Nepalese counterpart Anil Kumar Sinha in New Delhi, yesterday. During the meeting, both countries interchanged Letter of Exchange (LoE) amending the Protocol to the Treaty of Transit between India and Nepal. The Ministry of Commerce and Industry said that the letter enables direct rail connectivity along the Jogbani-Biratnagar rail link for both containerized and bulk cargo. It added that the initiative will facilitate transport from the ports of Kolkata and Visakhapatnam to the Nepal Customs Yard cargostation. The Ministry further said that the initiative is strengthening multimodal trade connectivity between the two countries and Nepal’s trade with third countries. This rail link, constructed with grant assistance from India, was jointly inaugurated by the Prime Ministers of India and Nepal on 1st June, 2023. These new measures are expected to further consolidate economic and commercial linkages between the two countries.

The meeting also included talks on ongoing bilateral initiatives to enhance cross-border connectivity and trade facilitation, including the development of Integrated Check Posts and other infrastructure.

**<><>CB/0452 HRS**